ॐ

स्वलेखसङ्ग्रहः

(आत्मप्रशंसार्थ)

స్వీయ లేఖ సంగ్రహము

(ఆత్మప్రశంసాపరము)

लेखकः — कविरत्न
चिदिरेमठीय वीरभद्रशर्मा -
बल्लगोंडा - नैजाम्



श्री शिवाय नमः

విషయానుక్రమః

నీలగిరి ... గురువారము

వేశ్యానిరసనము

—:o:—

... నల్లగొండ బాలకవి చిదిరెమఠము
వీరభద్రశర్మగారు

[illegible]

నీలగిరి గ్రంథాలయము

—:c:—

గ్రంథపరిచయము

427 వీరశైవ వివాహవిధి:— [illegible] నల్లగొండజిల్లా.

28-1-26 నీలగిరి

నీలగిరిపత్రికాప్రశంస

—:o:—

నల్లగొండ బాలకవి చిదిరెమఠము
వీరభద్రశర్మగారు
(కాశీక్షేత్రమునుండి)

[illegible]

22-4-26

విద్యాహృద్యతమము

—:o:—

నల్లగొండ బాలకవి
చిదిరెమఠము వీరభద్రశర్మగారు
(కాశీక్షేత్రమునుండి)

[illegible]

19-3-26 నీలగిరి

పోతివా! సోదరినన్ను భువినివిడిచి

—:o:—

నల్లగొండ బాలకవి
చిదిరెమఠము వీరభద్రశర్మగారు
(కాశీక్షేత్రమునుండి)

[illegible]

"చిదిరెమఠము వీరభద్రశర్మగారు"

మన నిజాందేశము నల్లగొండజిల్లా [illegible]

[illegible] (Frist Class) [illegible]

[illegible]

హైదరాబాదు

బసవచరిత్రావలోకనము

బాలకవి చిదిరెమఠము వీరభద్రశర్మగారు
(కాశీక్షేత్రము నుండి)

ఇదియొక మూడాశ్వాసముల చక్కని కావ్యము. దీనిని రచించినవారు ఆదవాని మున్సిపల్ హైస్కూలు ప్రధానాధ్యాపకులగు బ్ర.శ్రీ విద్వాన్ గంటిజోగి సోమయాజి బి. ఏ. ఎల్. టి. గారు. మేలులోఁ గూర్చున్నవా దూర్గమునివలె దీనిఁజదువుటకు ప్రారంభించినచో గ్రంథసమాప్తియగువరకును సులువుగాను రంజకముగాను కలుగిడినట్లుండును. పద్యరూపముగ వ్రాయబడిన నవలమాదిరి గాన్పించును. ఇందుగల స్వాభావిక వర్ణనము లిప్పటివారికే కావు ఎప్పటివారికైనను యానందము గలిగింపకమానవు. ఇంటిలో నెందుకైన గతిలేక పోయినను బంగారు స్తంభములని వర్ణించుట ప్రాచీనుల కభ్యాసముగదా! నేడవి వనికిరావు. శ్రీ సోమయాజిగారిట్టి వ్రాతని జాలవఱకు చిత్తమందుంచి రచించిరి. మచ్చున కువనయనశాలా వర్ణనమందలి పద్యమిక్రింద బొందుపరచుచున్నాను.

గీ. నాలుగిండ్లకునడువ నందంబుమిగుల
విరివిగానున్న పెద్దదౌ బయలునందు
తాటియాకులపందిరి దనరుచుండ
నేలయంతయు గంబళ్లు నిండియుండ
నిల్లగా గూర్చుండిరి సభ్యులెల్ల.

మరియు బసవ ప్రాక్రమ ముఖునకు సందర్భమున:—

సీ. వచ్చిపోవుచునుండు నారలతోసంది
సందు లేకుండిన సరణిదోప
పెంకాయలును బూలు నంకించి గుడిచుట్టు
దిరుగుడు శివభక్త వరులతోడ
గుడిలోననటునిటు సూచ్చుండియభిషేక
ములరించు ద్విజసత్తములతోడ
సంగమేశ్వరదేవ సాన్నిధ్యమునుండి
ప్రభుభక్తి గీర్తించు వారితోడ
తే. గీ. కలకలారావములతోడ వెలయునట్టి
యాలయంబున ప్రాగ్భాగ మంతగనది
యాత్రికులుసూచి నివసించుయంగణంబు
గనదియాకను మెల్లగా నడచుచుండె.

ఇట్టి సహజ వర్ణనలతో బోల్చిచూచిన శ్రీ శేషాద్రి రమణకవుల "ఉదయలక్ష్మి" సంపోలియుండును. ప్రాచీన బసవ చరిత్రకులు దీక్షితుల భేదమేమగాన పా. సోమనాథుడు మొదలగువారు బసవ చరిత్రతోబాటు విలదుల కథలుగూడచేర్చి పుస్తకంత పురాణము జేసిరే కాని ముఖ్యముగ బసవచరిత్ర నిజముగ నేటివారికి సంతృప్తిప్రదతి లేదయ్యె. శ్రీ సోమయాజిగారట్టి పిట్టకథల కట్టను దీసివైచి యథార్థమైన భావములతో నితివృత్తమంతయు గొంతమార్పు గావించి సక్రమముగ విరచించిరి. కఠిన దీర్ఘ సమాసపదముల వాడక ముద్దులొలుకు పదములతో గుప్పు "ఇజము" చందమున బన్నములనవిడింపగల యద్వితీయ ప్రజ్ఞకీక గలదు. శైలి కొకటి రెండు వృత్తముల జూపుదును. శ్రీకాంత్యమున

చ. ప్రకృతివిలాసలక్ష్మిమున భాసిలుచుండె
డకొన్నిపూలమా! మకహృదయ ప్రియం
బయిన మాధవమాలగ సల్లియుండి శా
నుక నానగంగ నంబరి సనూనముదం
బున మాతృభావకి కోవిధిగా దలం
చకయున్ననిబుద్ధులు పాతకోత్తముల్.

శ్రీ శ్రద్ధానందనిర్యాణము

బాలకవి చిదిరెమఠము వీరభద్రశర్మగారు
(కాశీక్షేత్రము నుండి)

[illegible]

నిజాం రాష్ట్రమందు కన్నడపత్రిక

వైశాఖ శు॥ ౧౦ సుపవారమునుండి పత్రిక యను శ్రీ నందగిం వేం॥ రంగారావుగారు మన రాష్ట్రమునందు కన్నడ పత్రికనొకటి వ్రాసియున్నారు. ఇది పొరపాటు [illegible] పత్రిక [illegible] [illegible] సంవత్సరములక్రింద [illegible] [illegible] [illegible] నిర్వహింపబడుచున్నది. ప్రస్తుత మీ మాసపత్రికా కార్యాలయము యాదగిరికి మార్చబడినది. హైదరాబాదులోని [illegible] కర్ణాటక సంఘము త్వరగా మరొక పత్రిక [illegible] [illegible].

సవరణ

91-6-27 తేది సంచికలో ప్రకటింపబడిన బసవ చరిత్రావలోకన మనెడి వ్యాసము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గమనింప ప్రార్థితులు.

బసవ శైశవ వర్ణన సందర్భమున

ఉ. గుమ్మడిపండువోలె వెలుగొందెడు నా
కృతి గున్నమావిలే। రెమ్మలబోలుహస్త
ములు రిక్కలరాయని మేనిచాయతో।
రమ్ముగ దామరల్ మెసవి రంజిలికుల్క
ను సంచపిల్లలా। వమ్మొనరించు నేత్ర
ములు భాసిలుచుండు కుమారుగాం
చిమే। యమ్మలు సైననెత్తికొని యల్మిరి
బెట్టుదు రెన్నొముద్దులా.

ఈగ్రంధమునకు ముఖ్యముగ "మ
తోద్ధారకుడ"ని నామమిడి చాలమేలొన
రించిరని చెప్పకతప్పదు. ప్రవలి మహా
శయులందరును బసవడు వీరశైవ మతస్థా
పకుడను యసత్యమును వ్రాయ సాహసిం
చిరి. శ్రీసోమయాజిగారీ దురభిప్రాయమును
బారద్రోలుటకే తమ గ్రంధోపోద్ఘాతమున
బసవడు వీరశైవ మతస్థులకు బూజనీయులు
ను ముఖ్యులునగు పంచాచార్యుల సిద్ధాంత
ప్రకారము సక్రమముగ లింగధారణమొ
నరించిన శివభక్తుండనుట నిర్వివాదాంశమ
ని యథార్థమును వ్రాసి తమ యసూయా
భావమును నిక్కముగ ప్రకటించినధన్యత
ములు వీరు.

గ్రంధపీఠకయందు

"చం॥ కులమును వంశమునుకా దెలుప గోరి
కగల్కడు నాకుగొంచెముకా।సులలితమాచు
సద్రసనుశోభితమైన కవిత్వమునామహా। సు
లభముగా రచించికవిసూర్యుడు నాజనుగా
ళిదాసుడే। కులమునబుట్టెనో దెలుపగోరె
నె నెంచుకవానినివ్రాతలకా॥" అనికృతికర్త
లు రచనాదియందు స్వవంశావళి కధనము
సేయుటనుగుఱించి తమ యగర్వమును వెల్ల
డించినను గ్రంధకర్త వంశానుచరితమెఱుం
గగోరు పాఠకలోకమునకిదియెంత మోయని
వార్యమైయుండును. మఱియు గాళిదాసాదు
లు స్వీయకృతులందు వంశాదికమునుబొం
దు పఱచకుండుటచే వారి కాల దేశ వర్ణము
ల నపేక్షించునిప్పటి మనవారిలో నన్ని వివా
దములు బయలుదేరెనో మహాశయులెఱుం
గనివి గావుగదా!

శకట రేఫార్ధానుస్వారములిందు బా
టింపబడలేదు. ర,ఱ,ల భేదమునఱించినగాని
భాషాభ్యాసము మఃగాదట! అక్షరములెంత
దక్కువగానున్న నంత భాషాభ్యాసముని
యభిప్రాయ పసువారంసమును మన భాష
లోని మహాప్రాణ వర్ణములనన్నిటినిదీసి అర
వభాషలో వలె భగవంతుడనుటకు మారుగా
పకవంతుడని మృదువుగ వ్రాసి పకపకనవ్వెం
చెదు యభ్యుదయముగలిగించిన బాగుగనుం
డెడిదేమో? ప్రకృత మనేక భాషలలో నా
కేరితినిబలుకగల యక్షరములు రెండుండిన
చో విసర్జనీయములేనా! ఆంధ్రుల దుర
దృష్టవశమున భాషలోనుండి శకట రేఫ
ర్ధానుస్వారములు నశించవలసిన కాలమాస
న్నమైన దేకాని ఈ వివాదముసం జేయుభ్యు
దయమును లేదని నా యల్పబుద్ధికిదోచు
చున్నది.

శ్రీసోమయాజిగారు తమ సంస్కృ
తాంధ్రాంగ్ల విద్యానైపుణికను రూపముగ
బసవచరిత్రను బూరించిన ప్రతిభావంతులు
అంతియగాక

ఉ॥ రూపసులైన కాంతలసురూప నిరూపణ
జేయునట్లు సుద్దీపితవర్ణనల్ గనినతీరకకన్ను
లుకప్పారేకుతే। చూపులు బాణముల్
మొగముసోముడెగాకస యొక్కరూపమే।
చూపినదద్దిశిల్పమొకో చూపినవాడు కవీం
ద్రుడమ్యనో"

యని గొప్పదొక్కడును బాగుగ
విమర్శించిరి. గనుకనే వీరికృతియందు మ
నోహరములగు నవీనభావములును ప్రశస్తమై
న ధారాశుద్ధియును ముచ్చటలు గొలుపు
పద ప్రయోగములును గలిగి చదువరుల నా
నందసాగరమున ముంచివేయును "వీరి కవి
తాధార పేరునందెంత స్వల్పభేదమో యం
త మాత్రమే కానీ తిక్కనసోమయాజి ధోర
ణింబోలె నిరాఘాటముగానున్నద"ను శ్రీ
గాల్ల దిన్నసుబ్బారావుగారి యభిమతము జా
లవఱకు యథార్థమే! ఆంధ్రమహాశయులా
రా! ప్రతివారును వీరి కృతినాదరమున బ
ఠించి ప్రోత్సహించినచో కవితిలకులగు
శ్రీసోమయాజిగారి కృతిరత్నము లింకననే
కములు మనకు లభించునని ప్రార్థించు
చున్నాడ.

గీ॥ భవ్యమైయొప్పునిబ్భువి బసవచరిత
మందునుద్వితీయభాగము విందుగూర్చు
దానబసవ వ్యాఖ్యానంబుగాననగును
అందు 'మండెడు నగ్నిలో' ననెడుపద్య
పాఠమొనరించయోగ్యము బాలకులకు.

సుకవి వినికరము

శాలకవి, చిదిరెసుతము వీరభద్రశర్మగారు(శా. తే.)

కం॥ రాముడు వాల్మీకునిచేత
భీమాగ్రజుడ ఘటుంధర్మ ప్రియుడువ్యాసుచేత।
భూమిని ప్రసిద్ధిగాంచిరి।
కాము వైరికైన గీర్తి కవిచేగలిగెకా। ౧

కం॥ ప్రస్తావన కద్యముల।
విస్తరముగా నెవండువిరచించునొకో।
మస్తకము కవులనోనతి।
డస్తమించినను జగమ్ము నందేయుండుకా! ౨

కం॥ వాకేధన్యులు పెద్దలు।
వారికులంబునని యశము వర్ధిలుచుండుకా।
మేసుకృత కావ్య లిల మితి।
మీరియదే కావ్యమందుమెరసిరి ప్రభువుల్। ౩

కం॥ ఏరాజా కిటు ప్రక్కల।
శేనో సుకవీశ్వరులను లేదులుకరంబుకా।
కారా!రాజు లసంఖ్యులు।
యేకి పరిచితమువారి యితిహాసంబుల్। ౪

గీ॥ విద్వత్కవీదులగే సుకవీశ్వరుండు।
కవులమని వ్రాయువారెల్ల కవులెనిజము।
పొట్టకూటికి బెంచిన పిట్టలన్ని
చిలుకవలె నన్నటికైనః బలుకగలవె?. ౫

ఉ॥ కొందరు లోభిచందమునః
గూర్తురుయర్థములకా ప్రసందుగాకా.
కొండలు వేశ్యరీతి నితి
కోమలమంచు యలంకరింతురిగా
కొందఱు సద్రసమ్ములను
గూర్చివసింతురు గారడీలుగా
కొందఱు సత్కవీంద్రులిలః
గుప్పుమురర్థరసాదులన్నిటికా. ౬

రజతోత్సవసంచిక

(ఒక దూరస్థానుడు)

ఇయ్యెడి హైదరాబాదు శ్రీ॥ కృ॥ ఆంధ్రభాషానిల
య రజతోత్సవ సందర్భమున మనోహరములగు పద్యగద్య
వ్యాసములతోడను ప్రశస్తమైన కథములగు చిత్రపటముల
తోడను వెలువడి సర్వాంధ్ర జనాదరణ బడసిన దనుట ని
స్సందేహమే! కాని మన కొత్తమాంధ్రోద్యమ కార్యప్రచా
రకులు ప్రత్యక్షమున కదా యీ దాసిని బత్రికా మూ
లమున ప్రకటించుటయు గొంతపనియైనట్లు దానిని మరచి
పోవుటయు సహజాచరణగాః బరిణమించుచున్నది. అనే
ను కాలమువలనః గొంతయాలస్యమైనను మొప్పటికప్పుడు
విషయమును బ్రకటించుచుండవలయును. లేనిచో మ
మ్మన్యాయముగ మోసపుచ్చిరని ప్రజ లనుమానించుట దే
టస్థించును. "మార్గశిరమా మీ నెలలో గొప్పవారికొఱకే
గొల్లుసబ్బుగల ఫౌన్‌టెన్ పెన్నుచితముగా నీయబడును" న
టుల "రజతోత్సవ సంచిక మొదలు చందాదారులైన
వారికిః దరువాత వెలువడు ద్వితీయ సంచి
క యుచితముగా నొసఃగఃబడున"ని ప్రకటిం
చిరిగాని ౨-3 మాసములు గతించినను
దానిపేరుమాటైన నెత్తలేదు. సంచికా
ముద్రణార్థమై సహాయ రూపముగను దా
తలు ద్రవ్యమొసంగి యున్నారు. ప్రాపకు
లు రు, ౧ ల వెలకోగాని యున్నారుగను
క ద్వితీయ సంచికా ముద్రణః దను ప
రికరములు గలవనియే తలంచెదను. ఒక
వేళ నుత్సవ సంరంభమున సిద్ధమైయును
టీకసాంకల యన్నపానాదుల కొంతు వ్రాయ
మొదర్చితి మందురా? అన్న దానార్థము
యున్న ధర్మాత్ములగు స్థానిక మహాశయు
లు బద్ధకంకణులై నిలచి యుండిరిగదా!
ఆంధ్రభాషానిలయ కార్యదర్శిగారీ విషయ
మున దరుచాయ్యవలంబించి పాఠకుల శ
ంకాసమూహలమును బూర్తిచేయుదురుగాక!

వీరశైవమతము

చిదిరెమఠం వీరభద్రశర్మగారు

శ్లో॥ పంచాననకలాన్యాసాన్,
పంచాక్షర మహామఖాన్,
పంచసూత్రి కృతోదంచ
పంచాచార్యాన్ జగద్గురూన్.

వీరశైవులస్థితి:— వీరశైవు లాంధ్రకర్ణాటక తమిళమహారాష్ట్ర దేశములయందేగలరు. అన్యప్రాంతములయందును ఒకటిరెండు తప్ప కాని జనులు లభించరు. భరతఖండమున వీరశైవుల సంఖ్య (3200000) ముప్పది రెండులక్షలు (ఇందు నామమాత్రమున లింగధారులగు దేవాంగులయొక్కయు స్థలపతి జంగములు మొదలగు వారియొక్కయు సంఖ్య చేరియుండలేదు.) కాశీ వీరశైవ శ్రీ జగద్గురు సింహాసనసంబంధ మగు శాఖామఠ మొకటి మాత్రము నేపాళ రాజధాని ముఖ్యపట్టణమునందుగలదు. అమఠమునకు సంబంధించిన సంతతివారలు 10-12 గుమ్మకులు. చాలకాలమునుండి మనదేశ సంబంధము లేనివారగుటచేత వారి యాచార విచారములు మారిపోయినవి. కాశీపీఠ మహాస్వాములవారు (1910) పదునొకండవ సంవత్సరములో కేంద్ర దేశసంచార మొనర్చుచు నేపాళదేశమునకు వెళ్ళిరి. అట్టితరి శ్రీ స్వాములవారి పాండిత్యాదుల ప్రభావములకచ్చెరువంది నేపాళ మహారాజుగారు శిష్యులై కొంతభూమి నొక మఠమును దానముగ నొసంగి యవి శాశ్వతకాలమందుండునట్లు శిలాశాసనము వ్రాయించియిచ్చెను. ఆశాసన మిప్పటికి నామఠమున గలదు. ఆసమయమునందే శ్రీస్వామివారు మఠరక్షణార్థమై శిష్యుల నచట నిడిరి. ప్రాసంగత్యపోష్యపురి సుతము నేపాళమున 11-12 జనులగా నెలకొనిరి. వీరశైవులు బసవనిచే బొమ్మలనుట కిది యొక బలవత్తరమైన ప్రమాణము. మరియు గాన్ధార దేశమునందును తెలుగునుండి వీరశైవు లున్నారు. వీరి విషయము చాల బలవత్తరమైనది. కష్టములని దలచి టూరిస్టుల వెంట వెడలిరి. కష్టభీప్రాయము సంతతో శైవము నాశనము. కాని వీరు చాలనరకకష్టము లనుటం జేసి యాచార విచారములు కడు హీనముగ నున్నవి ఇటులే యజ్ఞానులగు వీరశైవు లేయే ప్రదేశములందు వాసించుచున్నారో పరిశోధనలవలనగాని బయల్పడదు.

వీరశైవమతస్వరూపము:— భరతఖండమున ననేకమంది యాచార్యు లుదయించి తమతమ మతములు సిద్ధాంతపరచి పరమతములను సర్వతోముఖముగ ఖండించి బ్రహ్మసూత్రములను, గీతను, ఉపనిషత్తులను భాష్యములను దమ మతపరముగ వ్రాసిరి. (క్రీస్తుపూర్వప్రారంభమునుండియు) అట్టిమతములు, ద్వైత, అద్వైత, విశిష్టాద్వైత శక్తివిశిష్టాద్వైతములని పేర్లుగల మతములుగలవు. ఇందు శక్తివిశిష్టాద్వైతమే వీరశైవ మతము. ఈ మతస్థాపకులగు శ్రీ జగద్గురు పంచాచార్యులు ప్రస్థానత్రయములపై భాష్యములను వ్రాసిరి. (శ్రీ రేణుకా (రేవణ) రాధ్యదారుకారాధ్య, పండితారాధ్య, ఏకోరామారాధ్య, విశ్వారాధ్య యనునవి పంచాచార్యుల పవిత్రనామములు) వీరశైవుల ప్రస్థానత్రయ భాష్యములు దురదృష్టవశమున వీరి యజాగ్రత్తవలనను కాలగర్భమున నశించిపోయినవి. ఒక రేణుకశివాచార్యుల బ్రహ్మసూత్రభాష్యము మాత్రము జగద్గురు శాఖ సంస్థానమగు ముఖ్యగ్రంథాలయా మఠమునీకలో గలదు. ఇకతర్వాత యాచార్యులచే వ్రాయబడినవి శ్రీకంఠభాష్యము. (ఇందు కొంతభాగము లభించినటుల వామీటి మొకటు వ్రాయుచున్నాను.) శ్రీకరభాష్యము (బెంగుళూరులో ముద్రింపబడుచున్నది.) శివాద్వైతమంజరి, సిద్ధాంతశేఖరము, సిద్ధాంత శిఖామణి (శ్రీ రేణుక శివాచార్యుల అగస్త్యునకు బోధించినది.) లింగధారణ చంద్రిక క్రియాసారము వీరశైవాచారశాస్త్రములు మొదలగు గ్రంథములు చాలగలవు. ప్రాచీనకాలమున (౧౦౦౦ సంవత్సరములకుపూర్వము) వీరశైవ మతమందు చాతుర్వర్ణ్యములుండెను. పౌరోహిత్యాది క్రియలను నెరవేర్చు మాహేశ్వరులు బ్రాహ్మణులు క్షత్రియులు నుండిరిగాని ప్రస్తుతము కొడగు రాజులు కెలది రాజులు, పట్టెంపద్రిచోళరాజులు పుంగనూరు రాజులు కొందఱుమంది క్షత్రియులుమాత్రము క్రమక్రమముగ వచ్చుచున్నారు. ఇక బలిజలు (బణిజులు) వైశ్యులనబడుదురు. బలిజలను కన్నడదేశమున "బణిజగ" నియును మహారాష్ట్రదేశమున "వాణ్యా"యనియును బిలుచుచున్నారు. గనుక బలిజశబ్దము ఒకే శబ్దము నుండియే పుట్టినదనుట కనేక ప్రమాణములను జూపించవచ్చును. వీరశైవులను లింగాయత్ (ఉర్దు) జంగములు జంగమదేవరలని ప్రతియొక దేశమున నొక్కొక్క రీతిని బిల్చుచున్నారు. వీరశైవులలేమ గ్రంథములందు గానిచెప్పనప్పుడుగానితమ జాతి మాహేశ్వరులమనియును లింగిబ్రాహ్మణులమనియును, ఆమ్యగోత్రములమనియును లింగధారులమనియును కడకు జంగమస్థ్యులమనియు అనుచుందురు. లింగిబ్రాహ్మణు లనుటకు వీరశైవేతర గ్రంథములందును ప్రమాణములూపించ వచ్చును. భారతానుశాసనిక పర్వమందు ధర్మరాజు భీష్మునితో అర్యా! దానమునకు పాత్రులు లింగిబ్రాహ్మణులా? అలింగిబ్రాహ్మణులా? యని

శ్లో॥ కిమాహుర్భరత శ్రేష్ఠ పాత్రం విప్రాస్సనాతనా॥ బ్రాహ్మణం లింగినంచైవ బ్రాహ్మణం వాప్యలింగిన మ్మను వచనము నడుగుటయు భీష్ముడు (స్వవృత్తి మభిపన్నాయ లింగినేచేతరాయచ। దేయమాహుస్తపో రాజ హ్యుభాభ్యామే తదవ్యయా) యను శ్లోకమూలమున స్వధర్మమును బాటించుచున్న లింగి బ్రాహ్మణునకైనను అలింగబ్రాహ్మణునకైనను దానమిడవచ్చును. ఇద్దరు యోగ్యులేయని బోధించుటయేయును గౌతమస్మృతియందును "ముఖేసంత్రింహృదిధ్యానం మస్తకే లింగధారణం। త్రిధాయద్బ్రాహ్మణస్యాస్తి చతుర్బ్రాహ్మణలక్షణమ్మని వచించియుండుటచే వీరశైవుల చిహ్నములన్నియు బ్రాహ్మణలక్షణములని యొప్పికొనవలసియున్నది. తెనాలి మదిగొండ శ్రీ నాగలింగశాస్త్రిగారు వ్రాసిన "బ్రాహ్మణ్య వీరశైవచిహ్నని" యనుగ్రంథమునిందు యమున వీరశైవుల బ్రాహ్మణ్యమును గాగలరు. శ్లో॥ విప్రే నోచ్యతే విద్యావిద్య శైవ్యబోధనే। తస్యాంతమంతేయో శైవా। వీరశైవాస్తునే స్మృతా॥ యను శంకర సంహితానుసారము శివశైవ బోధకమగు విద్యనార్జించువారే వీరశైవులు. వీరశైవమతము శైవమతములోని యొక శాఖగాని వేరుగాదు. 'అచారభేదాచ్ఛైవస్య భేదస్సంకస్య భేదవా సామాన్యశైవం ప్రథమం మిశ్రశైవంతతఃపరం॥ శుద్ధశైవం తథాఖ్యాతం వీరశైవం తతఃపర' మ్మను పాగమేశ్వరాగమమునంటి ప్రమాణములను గ్రంథములనుండి చెపవచ్చును జూపించవచ్చును. కొందఱజ్ఞానమునను కొందఱు వైషమ్యముచేతను వీరశైవ మతమును శ్రీబసవేశ్వరుడు స్థాపించెనని భ్రమముగ బలుకుచున్నారు. ఇదిచాల ప్రమాదమైన విషయము. శైవమత శాఖయగు వీరశైవమునకు స్థాపకుడు బసవడైనచో శైవమతమునకు యెవడే యాచార్యుడు గావలెనుగదా! వీరశైవమత స్థాపకులు పంచాచార్యులు. అందు రేణుక శివాచార్యుడు కొలనుపాక సోమనాథ లింగోద్భవుడై యగస్త్య ప్రార్థనవలన మలయాచలముజేరి, వీరశైవ సిద్ధాంతము నెల్ల బోధించి యచ్చోట నే రంభాపురి సింహాసన స్థాపన మొనరించెను. దాని నిప్పటికిని వీరశైవాచార్యులధిష్ఠించుచున్నారు. దీనికి వీరసింహాసనమనిపేరు. మైసూరు ప్రాంతమున రంభాపురి (బాళెహొన్నూరు) యను నామములో ప్రసిద్ధి గాంచినది. రెండవ శ్రీదారుక శివాచార్యుడు వటక్షేత్రేశ్వర లింగమునం దావిర్భవించి యుజ్జయిని సింహాసన మధిష్ఠించిరి. (Oogein Bellary Dt) మూడవ శ్రీపండితారాధ్య శివాచార్యుడు. సుధాపండ మల్లికార్జునలింగమునుండి విరాజిల్లి శ్రీశైలము పథిపన మొనర్చిన దాంధ్ర వీరశైవులకు జాలమంచ ము. నాలవ ఏకోరామారాధ్య శివాచార్యుడు ద్రాక్షారామ రామనాథ లింగోన్ముఖుడై హిమవత్కేదారగమున సింహాసనమును స్థాపించెను. భారత క్షేత్ర భాగమున విదియేవిసర. ఇచట శ్రీ ఏకోరామారాధ్యుల శిష్యపరంపరలోనివారగు శ్రీజగద్గురు నీలకలింగ శివాచార్యులు ప్రస్తుతము వసించుచున్నారు. వేద మహావిద్యాలయము గలదు. ఈదేశజు లీసామివారిని రావల్ సాహబందురు, (the Raval sahebge Pookhimath. Garhawal Dt) ఇక నైదవ శ్రీ విశ్వారాధ్య శివాచార్యులు శ్రీకాశీవిశ్వనాథ లింగమున నావిర్భవించియచటనే సింహాసన మేర్పరిచెను. వారి శిష్యపరంపర యిప్పటికినిగలదు. వీరశైవమత పంచపీఠములలో గాశీపీఠము నకు గల యాదాయము భూపరిభుత్వము మరేపీఠమునకు లేవు. వీరశైవమతము ౧౦౦౦ సంవత్సరములక్రింద సంఖ్య జాలకొలదిగలదైనను "అష్టావిధార్చన సంపన్నః పంచాచారపరాయణః॥ వైదికంకర్మ సర్వం జ్ఞానైకఫలసాధన" మ్మనువిధానము ప్రమాణప్రవృత్తిజ్ఞానైకఫలసాధనమగు వైదికకర్మనాచరించుచు నష్టావిధార్చన పంచాచారధర్మములతో విరాజిల్లుచుండెను. కాని యిటీవల నేయివత్సరములనుండి వీరశైవమతమున దిగ్విజయపండితులుగాని జగన్మాన్య మహాపురుషులుగాని పుట్టలేదు. ఎనిమిదివందలవత్సరముల క్రింద నవతరించిన శ్రీబసవేశ్వరుడు వీరశైవులయల్పసంఖ్యనుజూచి చింతిల్లి మతాభివృద్ధి కరమగు నొకసంఘమును నిర్మించి దానియందు శ్రద్ధతో "ఏ కులమంను కెరదసని" యాదించు ప్రతివానిని జేర్చుకొనెను. అసంఘమున భక్తిప్రాధాన్యము గనుక విద్యావంతులందరును జేరిరి బసవడన్న దాతయగుటచేసి యాయన దాసోహ (సత్ర) మున నైరవజంగమవేషధారులగు వేనవేల యయ్యలు గలసిరి. మహానుభావుడగు బసవేశ్వరుడు చాతుర్వర్ణ్యపరంపరలను రూపుమాపిన యుద్దేశము మహోన్నతమైనదే! కాని యావిషయమున శ్రీబసవేశ్వరుడు సఫలత నందలేదు. ఆయనకు గార్యసిద్ధి సమీపించినపుడే విపత్తులను సంభవించినవి. ప్రతిపక్షులబలము ప్రబలెను. విజ్జలుని కుమారుడగు రాయమురారి బసవేశ్వరుని ప్రతికార్యమును ప్రతిఘటించుచు వచ్చెను. బసవేశ్వరునకు మహారాజ్యకారణకర్త, పరిస్థితులు చాలటి

దింపబడి, స్వతంత్రభావమును బోగొట్టుకొనినదగుటను కించిజ్ఞత్వాది హేయగుణముల ప్రాప్తియయిన కారణములచే బాధించబడి నానా దోసములయందు జన్మమంది దుఃఖపరంపరల ననుభవింప వలసి వచ్చును. లక్షస్వర్ణస్వామి శ్రీజగద్గురు పంచాచార్య స్థాపితమగు శక్తివిశిష్టాద్వైతలక్షిత (వీరశైవ) మతధర్మముల శ్రద్ధతో నాచరింపవలయును. అతడే ధన్యుడు.

శ్లో॥

శ్రీమద్వీర నివాసభవ్య మహామాహాదస్య రాభాను ఫోర్దా చిత్తుజ్జ్వలసుమా స్త్రీ సంభివర సంభోగ్యద పంచాననః సోమార్ధం సకలాది దృక్సుసుమిరా టం శివరస్వర్వదా నామారాజః నిరామసు స్తుతిపరాతా పాయాద్గురూ రేణుకః॥

వారాంగనావీరాంగణము

వినోదపాళముగ కాశీక్షేత్రమునుండి ... విచిత్రమను పేరభర్తి శర్మగారు యిట్లు వ్రాయుచున్నారు:— వెనుక ప్రకటించినట్లు విలాసపురి యందు ౩౪-౧౩-౨౨ తేదియందు అఖిలభారత వర్ష "వేశ్యామహాసభ" బహువైభవముగా జరిగినది. సభకు బెంగాలు, మళయాలు, బీహార్, కాశ్మీర్, కర్ణాటక, ఆంధ్ర, మహారాష్ట్రాది దేశములనుండి ప్రముఖ నాయకసానులు ఆగమించి యుండిరి. వేశ్యాకులమున కర్హములగు సర్వాంగసుందరముగ అలంకరింపబడిన స్వేచ్ఛా విహారిణీ శాఖ సెక్రటరియగు మిస్. ... గారు సభాధ్యక్షతకు ... యోగ్యురాలైనదని బెంగాలు విశాలాక్షిసాని యుపపాదించగా మహారాష్ట్ర మనోరమాసాని ఆంగ్లీకరించెను. ... సకలసభ్యులు కరతాళధ్వనులతో ఆమోదించిరి. పిదప మిస్. మోహినిగారు సభాధ్యక్షతను స్వీకరించగా గోదావరీ వృంగారిసాని ప్రప్రథమమునలో ... సంకీర్తనము చేసెను. పద్ధతిప్రకారము ... అనంతరము ... రాగమున ... జాతీయ గీతమును "... ప్రియా నను బాసితే ..." అనుపల్లవి ... పాడెను. పిదపవారు అధ్యక్షస్థానమున నిలబడి యిట్లు సంభాషించిరి:—

సోదరీమణులారా! మీరంత సమాజ్యముగు వేశ్యాజాతి ... అధ్యక్షస్థానము నాకొసగి నన్ను గౌరవించినందులకు ధన్యవాదముల నర్పించుచున్నాను. అనాదికాలమునుండి పరంపరగా వచ్చియుండిన భారతభూమికి భూషణప్రాయమగు మనయీ పవిత్ర వృత్తిని అరసికులు కొందరు నిర్మూలింప నెంచి యున్నారు. విచారము! విచారము! సఖులారా! మనమోపికలేనియెడల ... మన పండితులు ... చెప్పుచున్నారు. దీనిని మనము సహింపలేమని నేను దృఢముగా చెప్పగలను. మరియు ... కాలమునుండి ... మనలను ... గా ... ఇతిహాసములందు ... జన్మించిన ... గా ... వృత్తి ... మనయొక్క ... చెప్పుచున్నాను. పురాణేతిహాసముల యందు వర్ణించిన విధముగా మన పవిత్ర చరిత్రలను ... ప్రస్తుతము ... మనయాధిపత్యము ... చేయుచున్నవి. ... మన ... రక్షించుకొనవలెను. మనసోదరీమణులగు రంభా ... మేనకా తిలోత్తమాదులు స్వర్గమందు ... నాకమునందు సుఖము ... స్వర్గమును ... మన ... సౌందర్య ... సుందరులగు ... స్వర్గము ... స్వర్గమును ... చున్నారు. ఇంద్రాదుల ... వారి ... యుంచుకొని ...

నది. అందుచేతనే మనభాగినులు ఇంద్రసభయందు ప్రతిష్ఠాలంకారము గలదు. దేవదాసుల యందరును సాక్షాత్ విష్ణుభగవానుడే మనకేశవుడు (మోహినీరూపము) ధరించుకొని దేవతలకు పంచిపెట్టెను. ఇయ్యోగ్యతలుమాట లౌకికమై యుండవచ్చు. ఇదట్లుండగా మన కాదికాలమునుండి సహాయముగ గౌరవమున్నది: నూతులు ... ప్రఖ్యాతి చెందిన ... మై ... తేరను ... మన ... కళ్యాణ ... యోగ్యత ... మనుష్యులను ... మనసంఘమునకు ... వెలిగించిన ... అచ్చ ... ప్రాచీనమందు విశ్వామిత్రాది పరాశరాది మహామునులను కాళిదాసాది కవులను రాజాధిరాజులను మనలను ... చేసినవున్నది; ఇప్పటికిని మనసంఘమునకు సుఖము కొఱతలేదు. ఆయనప్పటికి మనయొక్క మనసంఘము శుక్లపక్ష చంద్రునివలె దిన దిన ప్రవర్ధమానమగుచున్నది. ఇంతలకొలది కులస్త్రీలు అన్నవస్త్రములులేక హాయ్ హాయ్ మనుచున్న ను మనభిక్షులు వారికి కన్నెత్తి జూతురా? అగ్నిసాక్షిగ పాణిగ్రహణ మొనర్చుకొనిన తమయర్ధాంగులను విడచి మనల యింటిచుట్టు ... మానధనములను ... పొందుచున్నారు. ... మన ... యొక్క స్వాతంత్ర్యమును ... చేయుచుండ బ్రహ్మ ... తమ గృహమందు ... భార్యాపుత్రుల ... మన ... వస్తువులను ... శుక్రాచార్యుని ... మన ... సర్వస్వమును ... మన ... బ్రహ్మచారులు, వేదాధ్యయనమును శాస్త్రాభ్యాసమును విడచి బాల్యవివాహములందును ... మన ... పండితులు ... మన సోదరీమణులు ... విద్యార్థులు కూడ మన ... యున్నారు. దేశమునకు ... మన ... వారు ... యున్నారు. ... మన ... సమాజము ... మనసోదరీమణులు ... మన ... యున్నారు ... మనయీ ... వారిని ... ఉచ్చస్థితియందు ... మనమిప్పుడు ... నిలబెట్టవలెను ... యున్నారుగదా! ... మన ... దవి ... చూడగా ...

మారణము ... మన ... నెట్లైనను ... నిశ్చయము ... ఈమన విశాలాక్షి ... నిలుపుకొని ... మన ... [illegible]

"... ప్రాచీనకాలమునుండి ... నేటివరకు ... మనవృత్తి ... వేశ్యాప్రభావము ... మనకు ... గౌరవము ... తెలియుచున్నది. అంతేకాదు మనకామము ... మనకు ... లేదు ... వేశ్యావృత్తి ... మన ... నశింపకుండ ... ఇప్పటివరకు ... పరిషత్తు ... సోదరీమణులారా! ఇంతకాలమునుండి ... మన ... సంఘము ... తీర్మానములు ... స్వీకరింపబడినవి.

౧. వేశ్యాకుల మణియగు ఎమ్. ... క్షేమముగా మహావిపత్తునుండి ... సభవారు హార్దిక సంతోషమును తెలుపుచున్నారు. ఇటువంటివారలచే ... ధనముగలుగు ... చేసినట్లు ... సభవారు ... తీర్మానించుచున్నారు.

౨. ... మహాత్ములు మన్నను ... మన ... వారు ... మన ... సంఘము ... మన ... సభవారు ... తీర్మానించుచున్నారు.

౩. మనయీ పవిత్రవృత్తి ... మన ... చేయవలెను.

౪. (కంగ్రెసు) మహాసభలో ... మన ... స్వరాజ్యము ... (ఉదా) ... కాంగ్రెసు ... తీర్మానించుచున్నది.

౫. హైందవులందు స్వరాజ్యము లభించినపుడు మన ... యున్నవి ... మన ...

౬. మేటి, పాపక్, నాన్, ... మన ... వ్రాసినారు ... యున్నది.

"... మన ... వేశ్యా ... నిలబెట్టి ... కావలసినదని ..."

వారాంగనా విలాపము

మంగళగిరి రాజునమ్మగారు

పతివ్రతలైన సావిత్రి, ద్రౌపది, అహల్య, మొ॥ పంచల కొందలను లిల్లా అధ్యవించిన, ధన్యాంతరమయిన భారతదేశమందు పతితులయినవారను ఉద్ధరించ... ఎంతటి దుష్కార్యములు చేయుచుంటిని! ఎట్టి ఘోరకార్యముల నొనరించితిని! ఇంతకాల జనమును విక్రయించు కట్టి క్రైనపు అగ్నిపాలైతిగదా!

[illegible]

మాన్యకొందునంతటి వ్యభిచారము లేని ఆదర్శ... సాంఘికులు ... శ్రీమతి యస్. సీతమ్మగారు పడియాడు ... బాలికా ధర్మపాఠశాల స్వగృహమున నెలకొల్పి ... వారిని హైన్యమునుండి ప్రమాద్వునించ చాలదు.

సభలవలన యుపయోగమేమున్నది. కార్యము గానరాని కొందరనుదు. కార్యములేని యాలో చనలు ... ఎన్ని సాంఘిక సభలు జరిపి ... అంత యుపయోగము ...

[illegible]

బ్రహ్మ సమాసకథ

(ఒకకథకుడు)

[illegible]

నీలగిరి

సింగన భారతము

—:o:—

బాలకవి చిదిరెమఠము వీరభద్రశర్మగారు

(కాశీక్షేత్రమునుండి)

౩౫౦—౪౦ సంవత్సరములకు పూర్వము శివమూర్తి సింగయ్యగారను మహాకవి పుంగవుండెను. ఈయనకు బొమ్మెర పోతరాజుకు వలెనే వృషభధుర కవితాధారయు అపారమగు పాండిత్యముండెడిదని. కాని పోతన్నగారు భాగవతకర్త సింగన్నగారు భారతకర్త యనుభేదమే భేదము. ఈభారతము భువనగిరితాలూకాలో నివసించు భాషాభిమానులు నుదారులునగు వైశ్య మహాశయులకోరకంకితముగా వ్రాయబడినటుల మా పెద్దలు వచించుదురు. కతిపయదినముల భువనగిరియందు నేనుండినచో నివ్విషయము తెలుపవీలగుచున్నది. శివమూర్తిగారి వమ్ము నల్లగొండ జిల్లాయందుగల దేవరకొండ తాలూకాయందలి బాల్యమున వినియున్నాను. ఈమహాకవిగారు కవియగు మా తాతగారును పరమమిత్రులు. ఆకాలమున శివమూర్తి సింగయ్య చిత్తారు గంగయ్య (మాతాత) గారలంటె మంచి పండితులట. కొన్ని చాటుపద్యములు మంగళహారతులుగప్ప మాతాతగారి గ్రంథము లేవియు నాకంట బడలేదు. అటులే సింగయ్యగారిది భారతకృతిదప్ప వేరొండుకృతి లేవియుండలేదు. సింగయ్యగారు పోతరాజువలెనే పొలముదున్నక బ్రతికెటివారట. కాని వారపుట్లో చదువునది కెట్లుండునో యెరుగరు. ఒకదినమున మహాయోగి యొకడు విద్యను బ్రసాదించినదనిగా నరసకన్నను నల్లగలిగిరియు నింక ననేకములగు వీరకథలను వినియున్నాను. యేసిరియేటున్నను వీరి ముఖ్యశిష్యులగు మా పిన్నాయనగారును చిదిరె వీరయ్యగారు కూడా కవిత్వమందు మంచి ప్రజ్ఞ సంపాదించిరి. ఇంకయవారు. శ్రీకృష్ణ శతాబ్దియు నాటకమును రచించి ఖమ్మం తాలూక వెల్లెలహాను లక్ష్మణరావుగారి కంకితమొనర్చి బహుమతి యొడసిరి. (ఇది మద్రాసు వైజయంతీ ముద్రణశాలయందు ముద్రింపబడినది) నరసింహ శతకమును పులిగిళ్ళలో నొక వియోగి కంకితమిచ్చిరి. మరియు భిల్లాగ కరభావరార చరితలను వ్రాసిరిగాని వ్రాతలో కొన్నిభాగములను మాత్రము వినియున్నాను. మా పిన్నాయనగారి కవిత్వమునుగురించి

గీ. ధామశిగిరిహ కట్టు సురారిదట్టు

భగ్నములమెట్టు లోభిసంపదలపట్టు

శత్రువ్రులను భయపెట్టు చంద్రమౌళి

వీరకవితిట్టు పిసుగుల వేతపెట్టు.

అని నుడివియున్నారు. (వీరు శివ సేతు నాతనతోట్ల చంద్రమౌళి వీరయ్య ప్రయోగించినారు) తమ ముప్పదియేండ్ల ప్రాయమునందె వైరాగిగ్యై కాసలకేగి నేటికి ముప్పది సంవత్సరములు గావచ్చినను సజీవులో నిర్జీవులో తెలియదు. ఇట్టి సుకవి శిష్యులనుగాంచిన శివమూర్తి సింగయ్యగారు గొప్పపండితు లనుటను

నింక ననేక కారణములు బలకోధించిన తెలుపవలెపో వు. వీరి చరిత్రనుంకని కొంతభాగము నల్లగొండ సమీపమునగల చర్లపల్లిలో లభించునటులు కారణము మిత్రుడగు చిత్తారు సింగయ్యగారింటియందు దయచేగా సింగయ్యగారు గనించుటయే! భాషాభిమానులే కవిపుంగవుని కావ్యవిషయములను బరిశీలించి సింగన భారతమును వెలయించుటయే కాదు; చరిత్ర యాంధ్రులకు విశామాన్యులను మా ప్రాంతముకు యశోదాయకుడగు భారతకర్త జన్మించలేదాయని చాటవలసి యున్నదనుకొనును.

ప్రభాతము

—:o:—

బాలకవి చిదిరెమ్మమువీరభద్రశర్మగారు

(కాశీక్షేత్రమునుండి)

౧

సీ. యమునానదీతీర కమలావళిపరాగ

భరితశరీరుడు మురళినాద

మదనాంగదహభూతినెదయందుదాలుపు

నాగారిశంఖ నినాదమెసగ

అజసతీమణీసువిద్యాధిదేవీహస్త

ప్రహారితవల్లికి బలుకసాగ

పాకశాసనసభా ప్రాంగణగంధర్వ

గానామృతముచవి గలుగజేయ

గీ. సంధకారాజ్ఞానము యఖిలదిశల

బరువులిడపరాజితయయ్యె భయమువలన

ఉడుగణంబులు శూన్యాద్రికురుకుచుండ

నప్పుడె ప్రభాతానంద మొప్పెదివిని.

౨

సీ. బుధయశశ్చంద్రికల్ బుడమినిరానెంచి

వృద్ధిగాంచిన సుప్రవృత్తియనగ

గూళ్ళలో నివసించు గువుచపిల్లలమేత

కైతల్లులేతెంచు గగనమనగ

రతిజాత శ్రమచేత మతిబోయినిద్రించు

యువతీమణులలేప గవయునసగ

రవిరాకయందనురాగము గలపద్మ

సంచయములనుమెప్పించుననగ

గీ. పల్లవమ్ములు కాంతిచే నుల్లసిల్ల

మందముగవీచు మల్లికామారుతమున

భారతావని సంద్రపు దీరమందు

తెల్లదెలవాగె పౌచర దెలిసికొనుము.

3

సీ. భూసురోత్తములుయమోఘమౌగంగాది

నదిమజ్జనమునకు నడచువేళ

వెన్నుడాలేలెమ్ము గన్నయా యాయూరి

బడినిభూపాళముల్ బాడువేళ

మకరంద పానాభి మమతనేమమ్మెదల్

కమలంబులోమేల్కాంచువేళ

కలకంఠకులములు కలకలరవమున

భీయూషకరణి మెప్పించువేళ

గీ. మీరెనోయని భయమంది సూరహితుని

వెనుకనుంచుక రత్నంపు గనినదాటి

భారత ధరామల పూర్వభాగమందు

నిచ్చెప్రభాత ప్రభావము నెగడెనుడి.

జంగం రంగయ్య


—

ఇది మానవయుగం ప్రతి విషయంలో పరిశోధనసల్పి చిత్ర విచిత్ర విజ్ఞానాలని వెదజల్లు తున్నారు. నేటిదాకా కొద్దిరోజులనుంచి ఒక శోధన మొదలెట్టాను. దాని తప్పనియ్య వాసమాత్రం లో లప్పుండా ఉంటుందా! భారతీయ రాష్ట్రాల్లో సృష్టాంతపు ప్రాణంతేదని గీతాట. ఇప్పుడు జగదీశ చంద్రబసుగారు జీవముందని సిద్ధాంతించారు! దానిమీద విజ్ఞానాచార్యులు కూడా ఔనని తలకాయలూపుతున్నారుగదా! తెలంటే వుందని నేను వాటి సాధించాను. ఈ విషయాన్ని పత్రికా సంపాదకులంతా తమ పత్రికల్లో ప్రకటించ బాగుగా ప్రోత్సాహమిస్తే శాకి లోకుల్లో వున్న బూటకభారతాన్నంతా శోధిస్తాను. ఇదు ప్రస్తుతం వినండి. చిన్నప్పుడు మావూరి (నల్లగొండ) మాలవాని బజార్లో పోరగాళ్ళమంతాకల్సి లెక్కలేని నాటాలు చేసి దుమ్ముగులుపునసే వాళ్ళము. ఆకాలంలో అంటేపన్నెండేండ్లకిందట ఒకసు. "జంగంరంగయ్య పాతాని లింగయ్య బాపని మైసయ్య" లు తెరని వాయించాను. వాటిసూది చెడరింత గర్జించినాసు. మావాళ్ళంతా అడిగాను. పండితులను కూడ కొంతమందిని విచారించాను. అందరూ జంగంరంగయ్య తేడనే తెలిపిచ్చారు. కొంచమెక్కువ తక్వ అంధ్ర జేశమంతా ఈ రైసులోంచే నేనొక్కణ్ణే మాత్రం ప్రతిఘటంగా వాదించాను గనుక నాటిసుండి ఇదికాను. కొలవ పిట్టదిక్కై పోయింది. రాయమూరుజిల్లా హైదరాబాదు మార్గంలో తేగలకల్లు అనేగ్రామముంది. అవ్వూరి పటేలు పేరు రంగణ్ణ అయన లింగాయతి(వీరశైవుడు) వారి అన్నగారి కుమారుడిపేరు వేంకటరావు వీరు ప్రస్తుత మున్నారు గనుక సంశయం ఏమీలేదు. ఆంధ్రదేశంలో ప్రసిద్ధమైన జగన్నాథుడను పేరు వైష్ణవులకు తిరుపతిలో పోయిందిగదా! పాలాఘాటులో జగన్నాథ శాస్త్రుల్ని నామిత్రు మొకడున్నాను. ఈయన అచ్చంగా వీరశైవుడ్ని మతాభిమాని కూడాను, ఇక పాతానిలింగయ్య మాట తీసుకుంటున్నాను, ఆయంతవురంజిల్లాశైవుమండి. తాతక యూత్రి మైజు కాపాయనవచ్చాను. మొదలాయనికి లింగయ్య అనే పేరుండది. ప్రస్తుతం వైష్ణవం పుచ్చుకున్నాడు గనుక పాతాని లింగయ్య అయిపోయాను. మరింమాత్రం మారింది. పేరు నిలిచిపోయింది. ఇదీయనఅప్రసు నేను రాసు కోతపాటవం పరిశోధనలో కొంతలోపం మాహరించింది. ఆంధ్రపత్రిక ప్రథమసంవత్సరాది సంచికలంగ్రుటలో ప్రకటింపబడ్డేయం. మనమిత్రుగారి వైష్ణవమం శైవమన్యాయాన్ని బలపరుస్తావుంటే అవకాశం లో బాపని మైసయ్యను ఇతఖాతము కారణాలను తెలియజేస్తానని తెలుపుకొమ్మని తప్పుకొంటున్నాను. చిత్తగించండి.

ఇట్లు

చిదిరెమఠం వీరభద్రశర్మగారు

బనారస్ సిటీ.



నల్లగొండ ప్రశంస

శ్రీరాములుగారిట్లు వ్రాయుచున్నారు:— "నిజాము రాష్ట్రమున ఆంధ్రోద్యమము ప్రారంభమయినది మొదలు, నేటివరకును దినదినము విరుచుగా వినుచున్నజిల్లాలలో నెక్కువ ప్రశంసింపదగినది నల్లగొండ జిల్లాయని యథార్థముగ చెప్పగలను. అసలు దీనికి రెండు గుట్టలమధ్య నుండుటచే నైసర్గిక ప్రత్యేకతకలదు. ఈ కారణమున, ప్లేగు మున్నగు జాడ్యముల కిచ్చట యొంతమాత్రము అవకాశము లేదు. చారిత్రక ప్రత్యేకత కూడ గణింపదగినదే. దీనికి పానగల్లు పిల్లలమర్రి, మొదలగు దేవాలయములేసాక్షి.

ఆంధ్రోద్యమము పాదుకొనిన పిదప పలుతావులందు గ్రంథాలయములు నెలకొల్పబడినవి. కాని ఇచటి గ్రంథాలయమంతకు పూర్వమే స్థాపింపబడినది. నిజాము రాష్ట్రమందలి తెలుగు జిల్లాలలోగల మొత్తము గ్రంథాలయముల సంఖ్యలో నాలుగవవంతు ఒక్క యీ జిల్లాయందే గలదు. కావున ఆంధ్రోద్యమమందీ జిల్లా ముందంజ వేసినది. ఇటీవల ఆంధ్రసభలు ప్రభుత్వమువలన నాపబడగా ఉన్నతన్యాయస్థానము చేసిన తీర్పువలన అన్ని గ్రంథాలయములకు గలిగిన లాభమునకు నల్లగొండ జిల్లాయే మార్గదర్శి. ఉన్నత న్యాయస్థానపు తీర్పు ఇప్పుడు శాసన రూపము దాల్చినదనికూడ తెలియుచున్నది.

నల్లగొండజిల్లా విశేషకులు మిక్కిలి తెలివిగల వ్యాసములనురచించుచున్నారు. శ్రీ. ధ. వేంకట రామానుజా చార్యులు, కోదాటి రామకృష్ణారావు ప్రభృతుల కవనము, గవ్వ అమృతరెడ్డిగారి భావగీతములు, అక్కెనపల్లి అనుపపల్లి రావుగారి హాస్యరస భరిత వ్యాసములు, గంగుల శాయిరెడ్డిగారి వ్యవసాయ విషయిక వ్యాసములు ప్రశంసాపాత్రములు.

నిజాంరాష్ట్రాంధ్ర ప్రశంసమున ప్రప్రథమము వెలువడిన తెలుగు వారపత్రికయగు "నీలగిరి" కూడ ఇచ్చటిదే. కొంతకాలము పూర్వము అమలులో నుండిన సంస్కారిణీ గ్రంథమాల, ఇదుగుర్తు నుండి కరీంనగరమునకు మార్చబడిన విజ్ఞాన ప్రచారిణీ గ్రంథమాల, ఏకశిలింగ కంఠాభరణ గ్రంథమాలలు కూడ నల్లగొండ జిల్లావారి సంపాద కత్వమున నల్లగొండ నుండియే వెడలినవి. ప్రస్తుతము చిన్నవైనను, గుణమునమిన్నయైన పొత్తముల ప్రచురించు ఆంధ్ర సారస్వత గ్రంథమాల కూడ నల్లగొండజిల్లాలోని తాలూకాయగు సూర్యాపేటయందే స్థాపింపబడినది. చిన్ననేడు హైదరాబాదునుండి వెడలుచున్న అచ్చతెనుగు "రయ్యత్" అను ఉర్దూ వారపత్రికయొక్క సంపాదకులుగూడ నల్లగొండజిల్లాకు చెందినవారే. కావున నల్లగొండ జిల్లా ఆంధ్రులు ఉర్దు, తెలుగు భాషలందు సరిసమానముగ విద్యా సంపత్తి గలిగి, గ్రంథరచనకు, పత్రికా సంపాద కత్వమునకు తగిన వారని నేను నిష్పాక్షికముగ చెప్పవలసి వచ్చుచున్నది.

నిజాంరాష్ట్రాంధ్ర జనకేంద్రసంఘమువంటి మహాసభయొక్క నిజస్వరూపమును ప్రకల్పించినది గూడ నల్లగొండయే. ఈమధ్య కేంద్రసంఘమును తదితర జిల్లా ఆంధ్రు లాహ్వాన పరచ జాలక తబ్బిబ్బు పడుచున్నప్పుడు తిరిగి ఈ జిల్లాయొక్క చిన్న తాలూకాయగు సూర్యాపేట ఆంధ్రులే దాని నాహ్వాన పరచుటకు నడుము బిగించుకొని ఆశ్చర్యకరమగు యేర్పాటులు చేసిరి. కేంద్రసంఘసమావేశములో పాటు వారితరసభల నన్నిటినో సమావేశపరచజూచి యేర్పాటులు తగినట్లు చేసిరి. కాని పరిస్థితులు ప్రతికూలముగ నుండుటచే ఆగిపోవలసి వచ్చినది. ఈ సందర్భమున ఇచ్చటి ఆంధ్రులకృషిని ఆంధ్ర ప్రపంచ మంతయు మెచ్చుకొని తీరినది.

అత్యుత్తమ వ్యాసముల రచించుచు కాశీపట్టణమున సంస్కృతము శాస్త్రము నభ్యసించుచున్న చిదిరెమఠము వీరభద్ర శర్మగారుకూడ నల్లగొండ వాస్తవ్యులే. వీరు కలకత్తాలో జరిగిన సంస్కృత పరిషత్తులో మిక్కిలి శోభాయమానముగ విజయముగాంచిన విషయము ఆంధ్ర ప్రపంచమునకు క్రొత్తగాదు.

నిజాంరాష్ట్రాంధ్ర నాయకులలో ముఖ్యులగు మాడపాటి హనుమంతరావు పంతులుగారు తమ బాల్యదశయందిచ్చటనే విద్య నభ్యసించుట వారి ప్రస్తుతప్రజ్ఞా విశేషములకు గారణము.

ఉన్నత విద్యాభ్యాసమునకు విదేశముల కేగిన ఆంధ్ర విద్యార్థులలో విశేష సంఖ్య నిచ్చటిదే. మచ్చునకు గోపాలరెడ్డి బారిస్టరుగారు, నల్లగొండజిల్లా మిర్యాలగూడెము తాలూకాకు చేరినవారు. డి.వి. రావుగారి (బి.ఎస్. సీ.) స్వగ్రామము కేవలము నల్లగొండయే. నల్లగొండజిల్లా దేవరకొండ తాలూకా కొప్పోలు గ్రామస్తులగు లక్ష్మణ రావుగారు (వెలమ మహాశయులు) ప్రస్తుతము లండను నగరమున విద్య నభ్యసించు చున్నారు. వీరు వ్యవసాయార్థము ఒక అద్భుతమగు బావిమోటను గనిపెట్టియున్నారు.

పరపతి సంఘములవంటి వ్యవహార సంస్థలయందిచ్చటి యాంధ్రులలో పలువురు పాల్గొనుచున్నారు. పరపతి సంఘములసంఖ్య ఇచటనే విశేషము. ఇచ్చటి సెంట్రలు బ్యాంకు తదితర జిల్లాల బ్యాంకులన్నిటిలో ప్రాముఖ్యత చెందినది. ప్రభుత్వపాఠశాలలు తదితర జిల్లాలకన్న నీజిల్లాయందే అధికము.

కళాభివృద్ధికొరకుగూడ నీజిల్లాయాంధ్రులు ముందంజవేసిరి. పనియంతగా ప్రస్తుతము జరుగకపోయినను ఇందుకు కళాభివర్ధనీపాఠశాలయే సాక్షి.

ఈ గ్రామమున ఒకటిరెండు ఉర్దు గ్రంథాలయములతోబాటుమూడు ఆంధ్ర గ్రంథాలయములుకూడ కలవు. ఒకటిఆంధ్రసరస్వతీనిలయము, రెండవది కళాభివర్ధనీపాఠశాలకు సంబంధించిన బాలసరస్వతీ గ్రంథాలయము, మూడవది నీలగిరి గ్రంథాలయము. వేయేల: నల్లగొండజిల్లా సర్వతోముఖముగ నభివృద్ధినొందుచున్నది. ఇచ్చటిఆంధ్రులలో కార్యోత్సాహము, కుశాగ్రబుద్ధి, సంస్కారప్రియత్వము, వ్యవహార చతురత, విద్యాభిలాష, నాగరకతభాషాసారస్యము మెచ్చదగినవి. ముందు కలుగబోవు ఇనుపదారి, విద్యుచ్ఛక్తి, నీటిగొట్టములు మున్నగుసౌకర్యముల వలన నల్లగొండ జిల్లా మంచిప్రాశస్త్యమును బడయగలదని నమ్ముచున్నాను."

గోలుకొండపత్రిక.

ఆశీర్వాదము.

శ్రీయుత నల్లగొండ బాలకవి చిదిరెమఠము వీరభద్రశర్మగారు. కాశీక్షేత్రము నుండి.

శ్లో॥ సాజీయాత్ గోలకొండాఖ్యా పత్రికా ముక్తికా.
యాభాష్య నగరోద్భూతా విశ్వర్య జనమ జితా.

కం. కాలాను కూలవిషయవి । లోలతను
నిజాము తెలుగు లోకులకెల్లన్ ।
మేలొనరిచి శుభవిజయ । శ్రీలంగను
„గోలకొండ" శ్రీశునికరుణన్ ।

సీ. అంకురించుము నిజామాంధ్ర జాతుల హృది । వాఙ్మయనై పుణ్య వైభవమ్ము । హైదరాబాదులో నాంధ్ర పత్రికలేమి । కొరతను బోగొట్టి సూర్పుమనసి । యమల నైజాము రాష్ట్రాంధ్ర కవీంద్రుల । భాసమా ధుర్యముల్ బంచియుసుము । పూర్వము నీ కున్న భూరిసామ్రాజ్యపు । గౌరవమున్పాసు గాంచికొనుము ।

గీ. వాఙ్మయసుమమాల, యాంధ్రుల పాలి బాల ।
పున్నెములబోసి తెనుగునుగప్పునుమ్ము శ్రోత
బోధకేళిక వితత వికోధిమూన ।
కౌశలముల పండనగుదువో „గోలకొండ"

సీ. శ్రీ ప్రతాపుని యొక్క సేవలందుచు నుండ. కొంతేమి సీకింక గోలకొండ. నైజాము బుధులు నిన్నాహ్వానముసేస్వ. కొంతేల సీకింక గోలకొండ. అపయమునని జామాంధ్రాపనింబుట్ట. కొంతేల సీకింక గోలకొండ. భాగ్య నగరపు నాంధ్రశాలి కన్నైయుండ. కొంతేల సీకింక గోలకొండ.

గీ. యఖిలసుకొనుము సీకిట్టుల మరియుండ ।
నారమునకెంపు వేళలవచ్చి యాంధ్ర ।
యునకె జనహృదయా మలభవనమందు
నృత్య మొనరించు „గోల్కొండ"
స్తుత్యముగను.

గీ. పుట్టితిపు సార్వభౌముని పట్టణమున ।
నెట్టినాఁడముత్తైన బోగొట్టి నమము ।
గట్టి మంధురిల సంతోష కట్టనిల్సి ।
కొట్టుమపు జయమిందుఖి „గోలకొండ."

సుభాషిత ప్రభావము.

బాలకవి, చిదిరెమఠము వీరభద్ర శర్మగారు.

(కాశీక్షేత్రము)

కం॥ ఫలములుగల విపినంబే.
బలమాసాసార్థకల్ప పాదపమునపక్
ఇలనొకటి సుభాషితమే.
కలదని రెండనది సుగుణ గణసంగతియుక్

గీ॥ దేశభాషలలోనను తెలుగు వృదువు
దానికన్నను మధురమై పరలుచుండు
కావ్యభాషయొసంగదుంబు గాసెవలప
నందునను సుభాషితమ్మెయానందదాయి॥

కం॥ గానమున సుభాషితమున.
మానిని క్రీడలను సెనని మనసుగరుగనో
వానిని యోగినిగానో.
కాననమున దిరుగు పశువుగానొనలంపుమా॥

కం॥ కవులును సుభాషిత రసమును.
దవిలి యనుభవింత్రు సుఖము దనివిదీరగా
భువిపొగ్గామట భార్యను.
లవమాసాసారి నామలాక్షముకొరకే॥

గీ॥ ముద్దరాళ్లను గనికను మూఢులెల్ల
వలచెదను రత్నములటంచు నుదారమతిని
కానిమూఁడు రత్నంబులె కలవుభువిని
అన్నము, సుభాషితంబును, యరయ జలము॥

కం॥ నయమునను యశస్సునపను.
సుకృతహము భజనమునపసానన్మనర్పా
రయమున సుభాషితమునకు.
భయమేలేకెంత పెద్దప్రకయమునందుక॥

గీ॥ అమరలోకములోనుంట నమృతమెల్ల
చక్కెరెల్లయురాయిమై చల్లనుంటె
ద్రాక్షమ్లాన ముఖమ్మున దాగియుంటె
నెనసుభాషితరసమున నెరచిగాదె॥

ఉ॥ ఎచ్చటి చంచలంబనుచు
సిధరవైకృతి నొందకేరదో
యొచ్చటిలోపలెల్లకదు
నింపుగద్రావిన క్షీణమొందదో
ఎచ్చటి సర్వపూర్వకము
లేకము గానొని యాడుచుండికో
యచ్చదియే సుభాషితర
సామృతపూరము భూరిలంబునక.

శా॥ ఛిన్నంబావిమనస్సునైన దృటిలో
గీతంబు బాడించునో
విన్నక్ నిత్యముచేయుసాన్ను నొకటక్
వేసారదోచిత్తముక్
ఎన్నక్ మూర్ఖుల చిత్తమాఙ్ణములో
నిచ్ఛించునో శ్రోత్రమై
తన్నానారస నొన్సుభాషితసుధక్
దాహంబుబోనాడుడీ.

కావ్యమే! భవ్యము.

బాలకవి చిదిరెమఠము వీరభద్రశర్మగారు.

(కాశీక్షేత్రము)

గీ. పోయియున్నారు కొందరు పుడమి విడచి
పోవుచున్నారు కొందరు భోరుమనుచు
శోకమయమయ్యె నశియించు లోకమెల్ల
కావ్యమే చిరస్థాయియు కలియుగమున॥

కం. ఎటులడుగవలయున మరుల
కటకటదివమందువారు క్షమలోమనమూక్
పటుకావ్య రసమునస్వాదో
యటనుండెడి యమృతబిందు వదిరేస్వాదో.

గీ. దుర్జనులగర్జనములచే దులనమోల
సజ్జనాళులు కావ్యంబు సంస్తుతింప
ఈసుమస్తకమునగల ఇందునకును
బాధయేలేదొ రాహువికోధి వలన.

కం. సరసరసముగలదై పుర
పూరనామాంకితముగలిగి యలరెడికవితల్
దొరకొనెదరు తేజ్ఞలిలక్
పరగంగాకు క్తిముక్త పంక్తుల పనికి.

కం. కవివిర్మించును కావ్యము
భువికృతిపతిబొందుకీర్తి బొలుపారంగాక్
కువలయ రక్షణమును జలము!
భవుడై రవికాసనంబు దగనిడు మాడ్కిన్.

గీ. దేవదర్శన శ్రవణముల్ జెలిమిగలిగి
నట్టి విటకవి హృదయముల్ యందమైన
సుఖసముద్రమునందు భాసురముదేల్చు
నదియె వనితయు కవితయు నవనియందు.

శా. అయ్యా! సజ్జనులార వాదుజనసం
బాలించుడీయెల్లరుల్
నెయ్యంబానుధనాకలోకమునకే
నేరమ శోధించినన్
ఒయ్యారంబగు నవ్యకావ్యములలో
నుప్పొంగుచుండెన్ గదా!
నెర్యోలం దగద్రావుడీ యమృతముక్
విద్యారమాకేతుకుల్.

శా. వ్యాకర్తల్గని దండిగా నమరగా
నైయాయికుల్ నిచుగా
శోకంబాచుచుక్ ఛాందసుల్ విరివిగా
సుస్థైన మీమాంసకుల్
శాకల్పించిన పుంసకాభిధునిగా
దాకంగ బోదావిలా
పాకారాయుత కావ్యకన్య స్వయమే
సాధించలం కొనియెలక్

మేలుకొలుపు.

బాలకవి చిదిరెమఠము వీరభద్రశర్మగారు.

సీ॥ హిందూమహమ్మదీయాందోళనమునందు
వేల ప్రాణమ్ములు వెస్సుచుండ
బ్రాహ్మణాబ్రాహ్మణ పక్షికగయ్యముల్
రెకిదక్షిణమందు జెస్సుమనగ
బాల్యవివాహపద్ధతులబోగొట్టక
యస్పృశ్యులుగాదు యనరివలుండ
దేవునిమూరియుదేమటంచుహసించు
నాస్తికమార్గికులాస్తిగనగ
అమలాంధ్రమాసమునావకపిపు
గాఢముగ నిద్ర కెందితోకనులమూసి
మేలుకొను మేలుకొను జాతిమేలుకొరకు
భారతీయ! శుభోదయ! ప్రథితకాయ!

సీ॥ ఆదిహిందుధ్రులు దీమతై మొగిలికుమంద
పంటరాదాన కెదు పెద్దింటివాడ
సమాజిలారెండకో సన్యాసులగుచుండ
శేస్త్రలవిమన జెల్లివాడ
వితవధూకల్యాణముల్ మనుష్యను జెయపగ
మాన్యతేమట్టి ప్రమాదనొంద
బంగారువంటి యూఖాలకమనుపర
హస్తంబు లేస్సనయర్పనొంద
ఎటులనిదించితెకో మాట మింతడైన
దలచకను పాపభూమికొకల్పడుండు
జనులకెకన్నుమూసినదేమనుచెప్పు
మేలుకొని కార్యమాహింపివిమేలుగనుము

పండిత మండలి

శాలకవి చిదిరెమఠము వీరభద్రశర్మగారు

[illegible]

సజ్జన సంఘము.

శాలకవి చిదిరెమఠము వీరభద్రశర్మగారు.

[illegible]

పుస్తక పరీక్షణము.

వం—వీరశైవ వివాహవిధిః (సంపాదకుడు. చిదిరమఠము వీరభద్ర శర్మగారు. ప్రకాశకులు రావి కోటి వీరయ్యగారు. చందుపట్ల, భువనగిరి తాలూకా నైజాం, వెల ౧ రూపాయి).

ఇది సంస్కృత భాషయందున్నది. దీనికి తెలుగు తాత్పర్యమును శ్రీ వీరభద్ర శర్మగారు వ్రాసి సంస్కృత భాషా పరిచయములేని వారికందరికిని చాలమేలొనర్చినారు. గ్రంథాదియందు విషయగాహ్యము సులభముగానగునటుల ప్రధాన విషయముల వ్యాఖ్యానము చేసియున్నారు. ఈ గ్రంథమందు నిశ్చితార్థమెట్లు చేయవలసినది వివాహ పూర్వమందు, వివాహమందును, నేమేమి చేయవలెనది, ఏమేమి మంత్రములు పఠింపవలసినది నాక బలీ గృహ ప్రవేశాది విషయములను మున్నగు వివాహ సంబంధ విషయములన్నియు సేకరింపబడియున్నది. ఇది వీరశైవ పురోహితులకు చాల సహాయకారిగా నుండగలదు.

శ్రీ శ్రద్ధానంద నిర్యాణము

శాలకవి చిదిరె మఠము వీరభద్రశర్మగారు.

[illegible]

గోల్కొండ పత్రిక

రజతోత్సవ సంచిక

రజతోత్సవపు మొదటి సంచిక వెలి సంవత్సరములు గడిచినను రెండవ సంచిక వెలుగుచూడ నాలస్యమగుటకు కారణమేమో! „సంచిక సగము ముద్రింపబడినది త్వరగా పాఠకులకందింపబడు”నని యున్న ప్రకటన శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ కార్యదర్శిగారే విదేశమున నివసించి యున్నారో తెలియకున్నది. ఇట్టి వైచిత్ర్యములే యభివృద్ధికి తోడ్పడునో!

„అభిమాని”

నీలగిరి పత్రిక

చాలకాలమునుండి సక్రమముగ నా కందుచున్న „నీలగిరి పత్రిక” సుమారు రెండు మాసముల నుంచి యగుపడకున్నది. సంపూర్ణముగ నిలిచిపోయినదాయేమి? ఈ వార్త „గోలకొండ” మొదలగు నే పత్రికలలోను ప్రకటింప బడలేదు. సంపాదకులు గమనింతురా?

„ఒక పాఠకుడు”

ఆంధ్రసభల కాత్మసందేశము

(చిదిరెమఠము వీరభద్రశర్మగారు)

శ్లో॥ దదతు విమలబోధాం, దక్షిణః పండితేంద్రాః
దిశతు సుఖపథం తే ధీరవర్యాస్సునిత్యాం।
భవతు విశద తుష్టిః ప్రాంతి సర్వాంధ్రచిత్తే
నిగదతు నిజకార్యం „నీలగిర్యాన్ధ్ర” సంస్థా॥

సీ॥ „ఆంధ్ర సరస్వతీ, యాలయ”పతులార!
యాదర్శముగ నేలుడాంధ్రవాణి।
„భజన సమాజము”బాంధవులార! మీ।
రతిరంగింపుడీ భక్తి, నింగిలేమును।
„వాణిజ్య వ్యవసాయ, పరిష”దధిగతులార!
దేశదైన్యవినాశ: మీరు గనుడి।
„ఆంధ్ర యువమండలి” యనుపమ ఘనులార!
యుక్తిఁ జెప్పుడిల్లనిరుద్యోగి ప్రజను।

గీ॥ నాంధ్ర సభనున్న నా బాంధ బాంధులార! ।
వినుడి-మీరలుపన్యాస, వివిధభావ।
మటు లెయ్యాచరింపుటకయి, యహర్నిశము।
బాటుబడి పూర్వభాగ్యంబు బడయుడయ్య.

వీరశైవ మతము.

(చిదిరెమఠము వీరభద్రశర్మ గారు)

సుజాత రెండవ సంపుటము ప్రథమ (౧౯—౩౭ జనవరి) సంచికలో నాంధ్ర పత్రికా కార్యాలయము వారి బసవ పురాణమును విమర్శించుచు „మహాత్మ్యదీయ మతపు జాడలింద నేకములు గలవు......మాల మాదిగ బోగి జంగముల నొకటిగా జేసినట్టిదీ వీరశైవమే” యని వీరశైవ మతమును గురించి కొంత యనావశ్యకముగ వ్రాతను వ్రాసిరి. ఏ మత విషయమునైన కాని తమ యభిప్రాయమును ప్రకటింపవలెనన్నచో నాయామత గ్రంథములను విపుల్యముగ పరిశీలింపక యే వ్రాయుట కేవల సాహసమగును.

జంగమ జాతియనునది బసవేశ్వరునికంటె బూర్వము లేదని పరిశోధనలో పారంగతులగు శ్రీ నేటూరి ప్రభాకర శాస్త్రిగారు సిద్ధాంతించి యాయుకదా! అట్టి లేనిలేని జంగమ జాతిని మాల మాదిగ వారిలో డెక్కటము చేసెనో తెలియకున్నది. అల్ప ప్రచారములో నున్న వీరశైవుల విషయమున నింతగా వెలిపిన లేఖకునకు విశేష ప్రచారము గన్న వీరవైష్ణవ మత వృత్తాంతము పరిచయము లేకుండునా! అయినచో నాళ్వారుల సమాచారములు జ్ఞాపకమునకు రాలేదు! సరె యీ విషయమిట్లుండనిండు! ఏ జాతిలో మాల మాదిగ బోగులు గలిసిరో యించుక వెలిపిన తరువాత ప్రత్యుత్తరము వ్రాసికొనవచ్చును.

ఇక మహమ్మదీయ మత జాడలింక గలవట, మఱియు ననేకములట! ఆ జాడలు రహస్యములు గనుక లేఖకుడు గోపనము గావించుకొనినాడు. అవేవో కాని తర్కశాస్త్రప్రకారమూహించినను గోచరము గాకున్నవి.

ఆంధ్రవీర శైవులలో నఖరాస్యులు లేనందున నితరులు వీరశైవులపై దాడిపెడలి యిచ్చవచ్చినట్లు గీచివైచుచున్నారు. ఆంధ్రులలో ప్రసిద్ధులగు బహుమంది లేఖకులు వీరశైవ మత విషయమున నలీకము లే వ్రాసిరి. ఇందుకు గారణమువారు వీరశైవ మత వాఙ్మయమును సరిగా పరిశీలింప కుంటయే! వీర శైవమతము చాల పవిత్రమైనదే కాక బహు ప్రాచీనమైనది గూడాను. రెండు వేల వత్సరములకు బూర్వమే వీర శైవమతమున్నట్లు బలవత్తర ప్రమాణములు గలవు. చరిత్రకు బనికి వచ్చు యనేక విషయములను నేను సంగ్రహించి యుంచితిని. నా దౌర్భాగ్యమువలన నాకింకను నట్టి గ్రంథమును బ్రకటించుటకున్న ద్రవ్యానుకూలత లేదు. వీర శైవమతమును గురించి నేనల్పము గవ్రాసిన వ్యాసము గత ౧౯౩౬ వ వత్సరపు సెప్టెంబరు ౧౬—౧౬, తేది యాంధ్ర పత్రికలో ప్రకటింపబడినది పాఠకులు గమనింప ప్రార్థన.

వీర శైవుల విషయమై దావాపు రెండు వందల మంది దూషించి వ్రాసిరి. వారందఱకు ప్రత్యేక గ్రంథమున సమాధానమీయవలయు నొన్నాను గనుక సుజాతలోని వ్రాతలకును లిఖవారినే ప్రత్యుత్తరము జెప్ప నుద్దేశించి యుంటిని కాని హైదరాబాదునందలి మా వీరశైవ బాంధవుల నేకులాగ్రహించి వ్రాసినందున నించుక ప్రస్తావించితిని.

నల్లగొండ ఆంధ్రసభలు

దిగ్విజయముగ జరిగినవి

సుమారు వేయిమంది సభలకు విచ్చేసిరి.

స్థానిక ఆదిమాంధ్రులేగాక, ఎందరో సూర్యాపేట తాలూకా ఆదిమాంధ్రులు కూడ కేవలము సభలకై వచ్చిరి.

(స్వకీయ విలేఖరి)

౨౧, ౨౨ మెహరు తే॥ ఫ. నాడు జరుగనున్న సభలకై సన్నాహము అంతస్థిరమై యున్నను, సభల సమావేశ పఱచుటకు ప్రభుత్వమువారి అనుజ్ఞ అనివార్యమని స్థానికోద్యోగులు నిర్బంధము కలిగించుట వలన, ఆహ్వానసంఘము వారిలో గొంతనిరుత్సాహము జనించెను. రయ్యతు, గోలకొండ పత్రికలలోని వార్తలు కొంతవరకు ప్రోత్సాహములుగనే యుండెను. కాని ప్రభుత్వప్రఅజ్ఞ ౨౦ మెహరునాటి రెండు గంటల వరకు గూడ రాకుండెను. దీనికి తోడుగ ఆహ్వాన సంఘమువారి హృదయముల వలె, ఆకాశము గూడ మేఘావృతమై యుండెను. అధికారుల చెదరింపుల వల్ల, వర్షము, ఏ ధారగ కురిసి, సన్నాహములకు భంగము గలిగించునాయని, భయము గలిగించుచుండెను. ఇంతలో "సభలు రాజకీయములు కావని, ఆహ్వాన సంఘ కార్యదర్శి మాకు నమ్మకము గలిగించుటచే, సభల సమావేశమునకు అనుజ్ఞనివ్వ వగుచున్నది" యను శ్రీముఖము చేరెను. అంతకు పూర్వమే ఆకాశమున నున్న కారుమబ్బులు గూడ ఈవార్త వినిన తోడనే, తమ చెదరింపులమాని ఒక్కటొక్కటిగ అదృశ్యములు కాజొచ్చెను. ఇంతియగాక, సమయము అనుకూలముగ తేవప్పడు మఖస్తోత్రము చేయుట ఒక ఆచారము కావున, మేనారులు పలాయనములగు నప్పుడు తమ కపటానంద బాష్పముల గార్చెను. దీనితో బాటె న్నెనో శుభసూచనములు తోడగలైను.

భజన సమాజపు వార్షికోత్సవము

ఈ వార్షికోత్సవ సభ అసలు రెండవనాడే జరుప ఆహ్వాన సంఘమువారు తలచి యుండిరి. కాని, మొదటినాడు కొంత కాలము మిగిలి యుండుట వలనను. ఆదినవాడు పరస్థానికుల సంఖ్య హెచ్చుగాను సన్నగిల మొదలిడునను భయము చేతను, వ్యవహారు సభాపంతరము కత్తిగనే, ఈ యుత్సవము జరుపబడినది. ఈ సభకు నిక్కచముగ అధ్యక్షుల నియామకము సందేహాస్పదముగనే యుండెను కాని, ఆహ్వాన సంఘమువారి కోరిక ప్రకారము మహారాష్ట్ర శీలూరు రంగధాము వామనరావు దయచేయుదురేమో యను ఆశ కొంతయుండెను. కాని చివరకు ఆహ్వాన సంఘమువారికి నిరాశయే కలిగినది. కావున, ప్రస్తుతము సభ నలంకరించిన వారిలో పెద్దలైన అధ్యక్షులను ఎన్నుకొనవలయునని తలపబడెను. కాని, ఇప్పుడు నల్లగొండలో నున్న మఠాచార్యులను (తిరుపతి స్వగ్రామము) అధ్యక్షులుగ ఎన్నుకొన వలయునని తలచి, తదాచార్యులవారి శిష్యులగు శ్రీ వాడపల్లి గారు, గం॥ అనంతరామరావుగారు, కే. రాములు గారు, వెళ్లి తమ కోరికను వెల్లడించిరి. ఆచార్యుల వారు కొంత తడవు మౌనించి, "మీ సభలో అస్పృశ్యతా సమస్యకు ప్రాధాన్య మివ్వబడునని వినియుండుటచే నేను సభ కధ్యక్షత వహించు కిష్టము లేదు" నిరి. గండికోట అనంత రామరావుగారు ఆహ్వాన సంఘ కార్యదర్శిగారు, మా సభలు రాజకీయములు కావని నమ్మకము గలిగించి ప్రభుత్వపు అజ్ఞ బడసినట్లు, భజన సమాజపు వార్షికోత్సవములో అస్పృశ్యతకు తావులేదని నమ్మకము గలిగించుటచే, ఆచార్యులవారో ప్పుకొనగా వెళ్లిన రాయబారులు నిష్ఫలమని మరియును వెడలి వచ్చిరి. కాని, ఆచార్యులగారి యభిప్రాయము మారినది. ఎట్లైననేమి ఆచార్యులవారు తమ అనంగీకారమును తెలుపుటచే, సభ నలంకరించిన వారిలో, పిన్న వయస్కులైనను, విద్యాధికులును, విజ్ఞాన వంతులునునగు కోదాటి రామకృష్ణారావు బి. ఏ. ఎల్. ఎల్. బి. గారిని అధ్యక్షులుగ నెన్నుకొనిరి. రసవంతమగు ప్రారంభోపన్యాసముతో అధ్యక్షులు పీఠము నలంకరించిరి. భజనసమాజపు కార్యదర్శులగు పి. శ్రీనివాస రెడ్డిగారు తమ కార్య నివేదికను జదివిరి. తరువాత ముఖ్యోపన్యాసకులగు కోదాటి రామకృష్ణారావు బి. ఏ. గారు 'అధ్యాత్మిక తత్త్వము' అను విషయముపై నుపన్యసించిరి. వీరు వయసునకు పిన్నలైనను, అధ్యాత్మిక తత్త్వమునకు ఓపిక, విశ్వాసము ప్రధానములనియు, మనజాతికి విశేషశక్తి యుండవలయుననియు, కాని అధిభయంకరస్వరూపముగ నుండుననియు, చెప్పిరి. ఇంతియగాక, ప్రకృతి శాస్త్రజ్ఞుల కలవిగాని విషయములు అధ్యాత్మిక తత్త్వము వలన తెలిసికొన నగుననియు, దేశమునందు శాంతి, జీవితమునందు తృప్తి అధ్యాత్మిక తత్త్వము వలన కలుగుననియు చెప్పిరి. మరియు, మానసిక శిక్ష, అధ్యాత్మిక తత్త్వమునకు సోపానమైయుండ, శారీరక శిక్ష మానసిక శిక్షకు కారణమనిగూడ నిరూపించిరి. వీరి తరువాత, గండికోట అనంతరామ రావుగారు భక్తి విషయము గురించి యుపన్యసించిరి. వీరు జనభక్తి పరసాధన మనియు, ప్రభుభక్తి దేశభక్తి ఇహసాధనము లనియు, జాతిమత భేదములు అస్మిక లేవనియు, దైవభక్తి కందరధికారులనియు, చెప్పిరి. అధునిక పరిస్థితులబట్టి సాంఘిక భజన కావలయునని యు, దీనివలన ఐకమత్యము కలుగుననియు గూడ చెప్పిరి. వీరు రెండవ ముఖ్యోపన్యాసకులు. వీరి అనంతరము ఓరుగంటి కిష్టయ్యగారు భగవంతుని సేవించుట వలన, కర్మానుభవములగు సుఖదుఃఖములు దగ్గునని యు ఇంకగొన్ని మనోహరములగు విషయములలో గూడిన తమ యుపన్యాసమును చదివిరి. వీరి తరువాత, అధ్యక్షులు ఉపన్యాసములన్నింటిని క్రోడీకరించుచు తమ ముగింపు ఉపన్యాసమును సభికుల మనస్సు రంజించునట్లు, గావించి సభముగించిరి.

పానకములో నొక బుడుక

ఈ సభతో మొదటిరోజు కార్యక్రమము ముగిసినది. కాని పానకములో నొక పుడుక గాన్పించి పానకమున్నిప్పు సా॥ ఐద్దరిలో కొందరు మహమ్మదీయ సోదరులు ఒక దరఖాస్తు నిచ్చుకొనిరట. అందు భజనసమాజము వారి పక్షమున భజన జరుగును కావున, దొంగ జహాంషరీపు పండుగ సందర్భమున ఆనాటి కాలమునకు భంగముగునని కాకోలు వ్రాసియుండినట్లు తెలియుచున్నది. ఈ దరఖాస్తును బట్టి మున్సిపుగారు "మీరుసలుపు భజనకొరకై ఒక కాలము నిర్ణయించిన బాగని" వ్రాసిరి. దీనికి కారణము ఈరాత్రి ముసల్మానులకు పవిత్రమగు రాత్రియగుటయే. ఆహ్వాన సంఘము పక్షమున ప్రత్యేకమగు భజనకొరకేర్పాటు చేయబడలేదు. భజన మందిరములో నేడు శ్రావణఏకాదశి యగుటవలన మామూలు ప్రకారము రాత్రికి భజన జరుగునని తత్సమాజపు కార్యదర్శి గారితో కనుగొనగా తెలిసినది. భజనరాత్రి తొమ్మిది గంటలనుండి ఆరంభమై పండ్రెండు గంటలలోగా ముగియును.

కాని, ఈప్రత్యుత్తరము పోలీసు మొహతమీంగారికి వచ్చినందున ఆహ్వాన సంఘాధ్యక్షులను బిలుపించిరి తత్సంఘ కార్యదర్శిగారు గూడ వారివెంటజని, పోలీసు మొహతమీంగారి తోడను, మున్సిపుగారి తోడను సంప్రదించి ఎటులో భజనరాత్రిపన్నెండు గంటలవరకు గాబోలు సేయుట కనుజ్ఞబడసి ఆరాత్రి భజనజేసిరి.

బస, మున్నగు ఏర్పాట్లు

పరస్థానికులలో వైశ్యులందరికి స్థానిక వైశ్య సంఘము పక్షమున వైశ్యవిధియందు బస, భోజనపు ఏర్పాట్లు చేయబడినవి. తదితరులకు, ఆంధ్రబాలికా పాఠశాలయొక్కటై, క్రిందిభాగములు, శ్రీనివాసరెడ్డి బస్సీలాలు సేటుగార్ల గృహములు ఏర్పాటుచేయ బడినది. వంటలకొరకు ప్రత్యేకముగ నొక బిల్లు తీసికొన బడినవి. భోజనపు ఏర్పాట్లు దివ్యముగా నుండెను. లాడు, పూరి, ఉపమా, కేసరభాత్ మున్నగు వంటలు చేయబడినవి. మొత్తము మీద పరస్థానికులకు ఏవిధమైన ఇబ్బంది కలుగలేదని చెప్పవచ్చును.

సభామంటపము

సభామంటపము ముందు స్వాగతము, సుస్వాగతము అని వ్రాయబడిన ఎఱ్ఱని, తెల్లని బట్టలు. గట్టబడి యుండెను. మంట పాంతర్భాగమున పెద్ద పెద్ద

దాసబోధ

(చిదిరెమఠము వీరభద్రశర్మగారు)

మూడు వందల సంవత్సరముల క్రితము మన నిజాం ప్రాంతము (బీడు)న నొక మహాపురుషుడుదయించెను. ఆయన పవిత్రనామము "శ్రీసమర్థ రామదాసస్వామి" ఆకాలమున జరుగుచున్న రాష్ట్రధర్మ విప్లవములను శాంతపరచ నిశ్చయించి ఏకబోధ వలన వీరులను ప్రోత్సహించి యుద్ధముల జేయించి శ్రీశివాజీ చక్రవర్తికి మహారాష్ట్ర పట్టముగట్టించిన మహానుభావుడీ సమర్థుడే! "ధర్మగ్లాని సమయములందునే నవతరించునని భగవంతుడు స్వయముగా వచించియున్నాడు కావున శివుడాంజనేయుని సమర్థరామదాస రూపములో నవతరింప జేసెన" నుట సత్యదూరము గాదు. సమర్థుని సహాయము వలననే శివాజీమహారాజు ధర్మరక్షణముసేయ గలిగెను. ఏతని బోధించుట యందు సమర్థునకు సామర్థ్యము మెండు. తన ప్రతిభా ప్రకాండమును బ్రదర్శించుచు వేనవేల శిష్యులను సంపాదించి దాదాపు వందమఠములను స్థాపించెను. వాని నిప్పటికి సమర్థ సాంప్రదాయ మఠములనియెదరు.

సమర్థుడు తన మహోపదేశ సంగ్రహమును "దాసబోధ" యను పేరుతో గ్రంథమును బ్రకటించెను. ఆ సుత్కృష్టరచన మహారాష్ట్ర మందంతట సంచలనము గలిగించినది. దానిని పండితులు శాస్త్రీయ గ్రంథముగను, పామరులు వినోద గ్రంథముగను, వేదాంతులు బ్రహ్మనిరూపణ గ్రంథముగను, రసికులు చాతుర్య ప్రబంధముగను, గ్రహించి పఠించ మొదలిడిరి. నేడును మహారాష్ట్ర, గుజరాథీ, హిందీభాషీయులీ గ్రంథము వలన బరమలాభము బడయుచున్నారు. సంస్కృతములోని సుభాషితత్రిశతి (భర్తృహరి)ని కన్నడములోని సర్వజ్ఞవచనము (త్రిపది) లను ఆంధ్రభాషలోని వేమన పద్యములను కొంతమట్టుకీ గ్రంథముతో బోల్పవచ్చును. ఇందుగల లౌకికోదాహరణములు ముద్దులమూట. గ్రంథపఠన మారంభించినచో మరియు విడుచుట రసికులు వదలలేరు. ఇంతయేల! "సకలజన మనోరంజనము"ని నామ మిడినచో నతిశయోక్తి గాదని నాతలంపు. ఇది యిరువది ప్రకరణములు గలదై ప్రతి ప్రకరణమును రసభరితములగు దశవిభాగములతో నొప్పుచున్నది. అనగా ౭౭౫౦ పద్యములతో రెండువందల వేరువేరు విషయములు కడు రోచకముగ వర్ణింపబడినవి.

మన పుణ్యవిశేషమున నాంధ్రభాషలోకి గూడ శ్రీ కో. చక్రధరరావు గారిచే ననువదింపబడినది. సుప్రసిద్ధులగు శ్రీ శేషాద్రిరమణకవు లిద్దానిని తమ కాకతీయ గ్రంథమాలలో బ్రకటింప సమకట్టినారు. కాని వారి కాంధ్రు లుచితముగ దోడుపడనిచో నా గ్రంథదర్శనము దుర్లభమనియే తలచెదను. ఇందుకు గారణము అది యెనమిది వందలపుటల పెద్ద గ్రంథమగుటయు వారిహస్తమున దగు ద్రవ్యముగాని ముద్రణాలయముగాని లేకుండుటయే. శ్రీ కవులు ప్రస్తుతము ముద్రణావశ్యకమగు ద్రవ్యము నప్పుగా గొనియైనను బ్రకటింతు మన్నచో కనీసము గ్రంథమున కైదనుమిది వందల చందాదారులైనను మొదలు గావలసి యుండును. కావున నాంధ్రులు త్వరగా నీగ్రంథమునకు తగు సంఖ్యతో చందాదారులయ్యును ఇతర మిత్రుల జేర్పియును ధనవంతుల వలన విరాళములను సమకూర్చియును కవులకు దోడ్పడుట పరమావశ్యకము. నిజాంరాష్ట్రాంధ్ర వాఙ్మయమును సర్వతోముఖముగ బరిశీలించుచు సుత్కృష్ట చరిత్ర గ్రంథమునివ్వగల శ్రీ శే. ర. కవులను నిజాంవాఙ్మయాభిమానులు విశేషముగ సహాయ మొనరించుట ముఖ్యకర్తవ్యమని నేను పదింబదిగ నివేదించుకొను చున్నాను.

వీర శైవమతము

(చిదిరెమఠము వీరభద్రశర్మగారు)

శ్లో॥ సింహాసన సమారూఢాన్,
పంచాక్షర మనూపమాన్,
పంచసూత్ర కృతో వందే
పంచాచార్యాన్ జగద్గురూన్.

వీరశైవులస్థితి:—వీరశైవు లాంధ్రకర్ణాటక తమిళ మహారాష్ట్ర దేశములయందే గలరు. అన్యప్రాంతములయందును ఒకరిద్దరే కాని వందలు లభించరు. భరతఖండమున వీరశైవుల సంఖ్య (3200000) ముప్పది రెండులక్షలు (ఇందు నామమాత్రమున లింగధారులగు దేవాంగులయొక్కయు స్థలపతి జంగములు మొదలగు వారియొక్కయు సంఖ్య చేరియుండలేదు.) కాని వీరశైవ శ్రీ జగద్గురుపీఠసంబంధ మగు శాఖామఠ మొకటిమాత్రము నేపాళ రాజధాని ముఖ్యపట్టణమునందుగలదు అమఠమునకు సంబంధించిన సంతతివారలు 10-12 గుడుకలరు. చాలకాలము నుండి మన దేశసంబంధము లేనివారగుటంజేసి వారి యాచార విచారములు మారిపోయినవి. కాశీపీఠ మహాస్వాములవారు (1300) పదమూడువందల సంవత్సరముల క్రింద దేశసంచార మొనర్చుచు నేపాళదేశమునకు వెళ్ళిరి. అట్టితరి శ్రీస్వాములవారి పాండిత్య తపఃప్రభావములకచ్చెరు వంది నేపాళ మహారాజుగారు శిష్యులై కొంతభూమిని యొక మఠమును దానముగ నొసంగి యవి శాశ్వతకాల ముండునటుల శిలాశాసనమున వ్రాయించియిచ్చెను ఆశాసన మిప్పటికి నామఠమునగలదు. ఆసమయమున నే శ్రీ స్వామివారు మఠరక్షణార్థమై తమశిష్యుల నచట విడిచివచ్చిరి. వారిసంతతియే ప్రస్తుతము నేపాళమున 10-12 జనులుగా పెంపొందినది. వీరశైవులు బసవనికంటె పూర్వులనుట కిదియొక బలవత్తరమైన ప్రమాణము మఱియు గాశ్మీరదేశమునందును కొలదిమంది వీరశైవులున్నారు. వీరిమతకక్ష చాల బలవత్తరమైనది. విష్ణువునిపలచ టాకనైపుండనిండు విష్ణువిగ్రహమును కనులలోనైనను గాంచరు. కాని వీరు చాలవఱకు కశ్మీరకులగుటం జేసి యాచారవిచారములు కడు హీనముగనున్నవి. ఇటులే యజ్ఞానులగు వీరశైవు లేయే ప్రదేశములందు సాంచుచున్నారో పరిశోధనవలనగాని బయల్పడరు.

